పసుపులేటి మల్లికార్జునరావు

# వేమనరాయుని పోరు



ఆ రోజు రాత్రి - సుమారు తొమ్మిది గంటల ప్రాంతంలో జరిగిందది.

పదిరోజుల క్రితం మొదటిసారి అలా అయింది.

అప్పటికి జయ వాళ్ళక్క ఢిల్లీ నుండి రాలేదు.

కాలేజి వదిలాక వో స్నేహితురాలి ఇంట్లో బుక్ తీసుకుని వచ్చేసరికి -అయిదు కావచ్చింది. బస్సుల్లో రద్దీ ఎక్కువయింది. ఏం హైరాణా పడతావ్ అనుకుని ఆటోని పిల్చి, మాట్లాడుతున్నప్పుడు -

కడుపులో దేవినట్టయింది.

హైద్రాబాద్ వీధులన్నీ మురుగుడు కంపు కదా - అలా కావడంలో ఆశ్చర్యంలేదు - అనుకొంది.

అదలా ఎక్కువవుతూ తొమ్మిది గంటలపుడు పెద్ద వాంతితో సర్దుకుంది.

అప్పట్నుంచి రోజూ - అదే వేళకు - ఇలాగే జరుగుతోంది.

మొదట ఎవ్వరూ అంతగా పట్టించుకోలేదు. రెండేళ్ళ తర్వాత పుట్టింటికి వచ్చిన భారతి అందరి మీదా కేకలేసింది. "వారం నుంచి అదలా అఘోరిస్తుంటే మీరెవరూ గమనించలేదా?" అని.

ఆవేళ ఆదివారం - ఉదయం కూడా- జరిగిందది.

చిత్రమేమిటంటే వాంతి అయిపోయి కడుపులో దంతా బయటకు వెళ్ళిపోయేక, జయకి హాయిగానే వుంటోంది.

"కొంప దీసి ఎవర్నయినా ఘాటుగా ప్రేమించావే?" అంది భారతి.

'ఏ ఫో! నీదంతా సోది' విసుక్కుంది జయ.

నానమ్మగారు కొడుకుని పిల్చి మందలించింది. "బాలూ! దాన్ని ఆస్పత్రికైనా తీసుకెళ్లి చూపించరా" అని.

బాలరాజు స్కూటర్ మీద కూతుర్ని డాక్టర్ దగ్గరికి తీసికెళ్ళేడు. డాక్టర్ శాంతకుమారి ఎం.బి.బి.ఎస్సే అయినా చుట్టుపక్కల మరో డాక్టరు లేనందువల్లా, వోపికస్తురాలు, ఆపైన ఐదురూపాయలే ఫీజుపుచ్చుకోవడం వల్లా-, జనం బాగానే వుంటారు. చిన్నా చితకా సుస్తీలుంటే బాలరాజు కుటుంబమంతా ఆవిడ దగ్గరే ట్రీట్‌మెంట్.

రండి రండి ఆహ్వానించి మర్యాద చేసింది.

కూర్చున్నాక - 'చెప్పండి' అంది.

"వారం పదిరోజుల్నించీ దీనికి వాంతులు...."

"పెళ్ళయిందా?" నవ్వుతూ అడిగింది.

"ఛీ! కాలేదు." అంది జయ.

"ఎన్ని సార్లవుతాయి?"

"ఒక్కసారే"

చుట్టూ ఆకుపచ్చ తెరలు కట్టిన బల్లమీద పడుకో బెట్టి పరీక్ష చేసింది. "కడుపులో తిప్పినట్లుంటుందా? నొప్పి వుంటుందా?"

జయ చెప్పింది. "అయిదూ, అయిదున్నరకి కడుపులో ఏవో రాళ్ళు తిరుగుతున్నట్టు వుంటుంది. అదంతా బయటికి వెళ్ళి పోవాలనుంటుంది. కళ్ళు లాగుతున్నట్లుంది. తలనొప్పికూడా. ఇవ్వన్నీ వాంతి అవగానే సర్దుకుని తర్వాత ఏమీవుండదు."

"పగలంతా, రాత్రి పడుకున్నాక..."

"ఏమీ వుండదు"

ఆవిడకేమీ స్ఫురించలేదు ఎసిడిటీ కావచ్చు. అదొక్కటే తొంభై రోగాలపెట్టె ఇవతలికివచ్చింది.

"ఉప్పు, కారం, పులుపు బాగా తింటావా?"

బాలరాజు అందుకున్నాడు. "మా అమ్మకి బి.పి. వాళ్ళమ్మకి సుగర్, నాకు ఎసిడిటీ. అందువల్ల యింట్లో అందరికీ చప్పిడి కూడు...

రొట్టెలూ..."

"బాగా ఆలోచిస్తుందా!"

"పెద్దగా లేదు"

ఆవిడో పుంజేడు డెజ:గా, పిడికెడు బి కాంప్లెక్సూ రాసి "రెండ్రో ులు చూద్దాం" అన్నది.

ఆవిడ అన్నట్లు రెండ్రో ులు ఏమీలేదు. కాని మూడోనాడు యధాస్థితి మళ్ళీ డాక్టరు దగ్గరికి పరిగెత్తారు.

ఆవిడ తిప్పి తిప్పి పాత ప్రశ్నలే వేసింది. అవే జవాబులు. ఒక వే కడుపులోనో మెదడులోనో కణితి లేదుకదా ?

"ఎందుకైనా మంచి . డాక్టర్ టోకరాలాల్ గారికి రిఫర్ చే ్తాను"

డాక్టరు గారి మాట ిని బాలరాజు అయోమయంగా చూసేడు.

* * *

టోకరాలాల్ అంటే - ం.డి. తర్వాత ఎఫ్ఆర్‌సిపి తో మొదలెట్టి ి పాతిక పాడి అక్షరాలున్న డాక్టరు.

ఆయన దగ్గరికి పోవా ిలంటే ముందే అపాయింట్ మెంట్ రా ుంచుకోవాలి. అయినా నాలుగింటికి వెళ్తే తొమ్మిదింటికి - దర్శనం దొరికింది. అదీ ఎప్పు ిపావుతక్కువ తొమ్మిదికి - జయకి వాంతం ందని లోపలికి కబురు చేస్తే.

ముందాయన - డాక్టర్ శాంత వ్రాసిన కథంతా చదివేడు. మళ్ళీ బా ి రాజు చెప్పినది వోపిగ్గా విన్నాడు. మళ్ళీ ాయను పరీక్ష చేశాడు. కడుపు మీద చెయి పెట్టి వేలితో కొట్టి చూసేడు. కడుపు ిలికి పోయేలా నొక్కేడు. కళ్ళూ, గోళ్ళూ చూసేడు. నాలిక, గొంతూ, కళ్ళూ, చెవుల్లోనూ చూసేడు.

జయలో ఏ రోగలక్షణమూ లేదు. అంతకు ముందు ఎంత బేచై ి అయిందో, ఇప్పుడంతా తేలిగ్గా వుంది.

"వూ!" అన్నాడు. ాదినిముషాలు పరీక్షిస్తే ఇరవై నిముషాలు ిలోచించాడు. బాలరాజు ప్రాణాలుగ్గ పెట్టి చూస్తున్నాడు. ఏదయినా సీరియస్ కాదు కదా అని దిగులు పడుతున్నాడు.

"నాకు కొన్ని సందేహాలు వున్నాయి. కొన్ని టెస్టులు రాస్తాను. ావి చేయించి తీసుకురండి."

తలూపేడు బాలరాజు.

"డోకిడోవా లాబ్‌లో చే ుంచండి"

ఫీజు వంద వొదిలించు ుని బయట పడ్డారు.

జయకి చిరాగ్గా వుం ి. ియీ పడిగాపులేమిటి? టెస్టులు , ఫీజులూ, తిరుగుడూ - ఏదో ఒకటి రెండ గంటలుండి పోయే బాధ. వోర్చుకుంటే సరిపోయె! దానికి - ఇంత హంగామా?

కాని నానమ్మగారు కొట్టి పడేసింది. "పెళ్ళికావాల్సిన పిల్లవి" అని పెళ్ళికి దీనికి ఏం సంబంధమో బోధ పళ్ళేదు.

డోకిడోవాకి వెళ్ళారు. అదొక నాలుగంతుస్థుల మేడ.

అక్కడంతా రోగాల మయంగా వుంది. రెండ్రూపాయల కిలో బియ్యం షాపుకన్నా ఎక్కువ జనమే వున్నారు. ఆ మనుషుల్ని చూసి "ఏమున్నది గర్వకారణం దేశమంతా రోగాలమయం" అని డిక్లేర్ చెయ్యవచ్చు.

కానయితే శుభ్రంగానే వుంది. కౌంటర్లో - వెనక - మనుషులు మీగడ రంగు నలుపులతో కూడిన డ్రస్సులతో - ఏవో రాస్తున్నారు. డబ్బు వసూలు చేసి డెస్కుల్లో వేసేస్తున్నారు. చిరునవ్వులు అతికించుకుని - చిలకల్లా ఇంగ్లీషులో కిలకిలలాడుతున్నారు.

క్యూలో బాలరాజు వంతొచ్చింది. ఆయనిచ్చిన చీటి పుచ్చుకుని చూసి ఆ రిసెప్షన్‌లో ఆవిడ ఒక నిముషం చదివి, ఏవో లెక్కలు వేసి - "పదకొండువందల అరవై రూపాయిలవుతుంది. రిజిస్టర్ చెయ్యనా?" అంది.

బాలరాజుకే కడుపులో తిప్పింది.

"పదకొండు వందలా?"

"అవును డీప్ ఎక్స్‌రే మూడొందలు. ఎఫ్.టి.ఎమ్. డెబ్బయ్, బ్లడ్, షుగర్ యూరిన్ తొంభయి, కె.యు.బి. వంద..."

పక్కనే వున్న జయకి వొళ్ళు మండింది. "అందులో పోస్టు మార్టమ్ రాయ లేదండి" అన్నది.

ఆవిడ అదే స్పీడులో "అది గవర్నమెంటాస్పత్రి వాళ్ళు రాస్తారు. మీరు అక్కణ్ణించి రాలేదు కదా!" అంది. బాలరాజు వేపు చూసి "చెప్పండి మా టై వేస్ట్ చెయ్యొద్దు. మీ వెనక ఎంతో మం నిలబడ్డారు" అని గద్దించింది.

"సరే! సరే! రాయండి" అన్నాడాయ

రెండు నిముషాలు ఆవిడ రకరక రిజిస్టర్లలో రాసింది. బాలరాజు గారిచ్చి డబ్బు తీసుకుని, మిని కంప్యూటర్‌లో ి ఫీడ్ చేసి, వచ్చిన పెద్ద రశీదు కాయితాన్ని బాలరాజు కిస్తూ "ఎల్లుండి పొద్దు మీకు టైమ్" అని చెప్పింది.

"టపా కట్టేయ్యడానికా?" మనుకుంది జయ.

"ఎల్లుండి ఉదయం పరగడుపు ఎనిమిదింటికి రండి. కొన్ని టెస్టులయ్యా ఏదయినా తిని మళ్ళీ చెయ్యాల్సిన టెస్టు ఉంటాయి" అని చెప్పిందామె.


"బతికి చావరా జీవుడా" అని అప్పటి బయట పడ్డా - ఎల్లుండి రాక తప్పలేదు.

రిపోర్టులు మర్నాడు యిచ్చేరు. అ తీసుకుని యీడ్చుకుంటూ మళ్ళీ టోకర్లా దగ్గరికి వెళ్ళారు.

అవ్వన్నీ చూసి ఆయన "ప్చ్!" అ శబ్దం చేసేరు. ఏం దుర్వార్తోనని బాలరా ప్రాణాలుగ్గపట్టుకుని వినడానికి సిద్ధం వున్నాడు.

"రిపోర్టులన్నీ నార్మల్! గాభరా లేదు ఎందుకైనా మంచిది - న్యూరాలజిస్టు గారి సంప్రదించండి" అన్నాడు.

జయకి తిక్క రేగింది. "దీనికన్నా యముడ్ని దర్శించమంటే బాగుంటుంది అనుకుంది. జాలిగొలిపే తండ్రి ముఖం చూసి వూరుకుంది గాని లేకపోతే పైకి అనేదే!



తప్పేదేం వుంది.

న్యూరాలజిస్టుగారు వచ్చాడు సాయంత్రం గానీ దొరకలేదు.

ఆయన గత గాధనంతా తవ్వి పోసుకున్నాడు. ఒక్కమాటగానీ, ప్రశ్నగానీ - అడ్డుగ లేదు. అవ్వన్నీ చూసి, తన దగ్గరున్న పాడ్ మీద ఏదో వ్రాసుకు మరో చీటి మీద ఇంకేవో రాసి అదే ఇందిస్తూ "డోకడొవాకి వెళ్ళి ఈ టెస్టులు చేయించుకు రండి" అన్నాడు.

అప్పటికే జయకి కడుపులో గాధ - ప్రారంభం అయింది. తొందరగా ఇంటికి పోవాలనుంది. "ఇంకేమీ వద్దు. ఇంటికి పోదాం నానా", అంది ఏడుపు గొంతుతో.

"వద్దంటే ఎట్లా తల్లీ"

"రేపు చూసుకుందాంలే ఇప్పుడంతా నాకెట్లాగో అవుతోంది"

"డాక్టరుకు చూపించి పోదాం"

"వొద్దువద్దు"కంగారుగా అంది. ఇంకేం పేర్లు పెట్టి ఇంకెవరినో రిఫర్ చేస్తే ఆయన మళ్ళీ టెస్టులంటాడని భయం....

సరే... జయ కోరిక ప్రకారం మర్నాడే వెళ్ళారు. ఈసారి అక్కడ మరొకావిడ వుంది. చీటి చూసి "పదిహేను వందలవుద్ది' అన్నది - తెలుగులోనే.

"ఆఁ!" బాలరాజా గొంతులో రాయి పడ్డట్లయింది. జయకి ఆచీటీని అది పట్టుకున్నావిడను వుండచుట్టి రోడ్డ మీదకు విసిరేద్దామన్నంత కోపం వచ్చింది.

"అవును. సి.టి హెడ్ స్కానింగు వెయ్యి. యీ సి జి రెండొందలు..' ఆవిడ తన లిస్టు చదువుతోంది.

జయ ఏదో అనబోతుంటే తండ్రి అడ్డుతగిలి 'ఇప్పుడు చేస్తారా, మళ్ళీ రేపో ఎల్లుండో రావాల్నా?" అనడిగాడు.

"ఉండండి! కనుక్కుంటాను". అని ఇంటర్ కంను తీసి నాలుగు బటన్లు నొక్కింది. బాలరాజా దుర్దాగా ఆవిడనే చూస్తున్నాడు. తండ్రిని చూసి జయకి జాలేసింది. పాపం, డబ్బుకు డబ్బూ వదుల్తోంది. తిరుగుడు, నానా హైరానుడీ....

"సరే మరో గంట వెయిట్ చెయ్యగలరా?" ఆవిడ అంది.

"చచ్చేదాకా మా పనే అదిగా" పళ్ళుకొరుక్కుంది జయ.

గంట అన్నదగ్గర మూడు గంటలైంది.

మళ్ళీ న్యూరాలజిస్టు గారి యింటికి ప్రయాణం ఈ దరిద్రపు హైద్రాబాద్‌లో ఎటుపోవాలన్నా కిలోమీటర్ల కొద్దీ దూరం. బస్సుల్లో పోతే త్రేతాయుగంలో బయల్దేరితే, కలియుగంనాక ప్రయాణమే. ఆటో అయితే కాలమూ, భారమూ అక్కర్లేకుండా నేరుగా బావుల్లాంటి గోతులున్న రోడ్లమీద, ఆటో వాలా డ్రైవింగు, ట్రాఫిక్ తనివి తీరా చూసి నరకమునికి వాకిట దిగవచ్చు.

అయితే యీ ఆయిదారు రోజులు- జయ ఒకటి గమనించింది. డాక్టర్ల టెస్టులు అంటూ తిరుగుతోంది కదా. ఆ కంప్లెయింటు ఎక్కువగా బాధించటం లేదు. బాధపెట్టినా, ఏదిపదిహేను నిముషాల్లో తగ్గిపోతోంది. ఒకటి రెండు సార్లు తప్ప -వాంతులూ లేవు.

"ఊఁ ఇప్పుడు చెప్పమ్మా. నీ బాధ ఏమిటి?" అని అడిగేడు న్యూరాలజిస్టు- ఆ రిపోర్టులన్నీ చూ...

జయ కసిగా చెప్పింది. "అయిదు తర్వాత ఎలాగో వుంటుంది. తిప్పటం, బిగదీసినట్టుండటం, కళ్ళులాగినట్లు తలనొప్పి. ఇదీగాక - ఏమనిషి కనబడ్డ బజార్లమ్మట ఉరికించి తన్నాలనిపిస్తుంది. కంటికెదురుగా ఉన్న వస్తువేదయినా ముక్కముక్కలుగా చెయ్యాలని ఉంటుంది."

"ఇది పీరియాడికల్‌గా - అంటే అమావాస్య పౌర్ణమిలాంటి రోజుల్లో ఎక్కువగా వుంటుందా?"

"లేదు".

"ఊఁ!" బారెడు నిట్టూర్చాడు. అయిదు నిముషాలు దీర్ఘంగా ఆలోచించి "నువ్వు కాసేపు బైటికెళ్ళు" అన్నాడు జయతో.

"రోగం నాకే! మా నాన్నకి కాదుగదా!"

"తెలుసులే".


జయ విసురుగా బైటకెళ్ళాక "శారీరకంగా ఆమెకేమీ లేదు. మెంటల్లీ షి యీజ్ డిప్రెస్డ్. ష్కిజోఫ్రెనిక్ ఆర్ సమ్‌కైండ్ ఆఫ్ ఫోబియా! సైక్రియాటిస్టుకి రిఫర్ చేద్దామను కుంటున్నాను" అన్నాడు.

బాలరాజా భయంగా చూసేడు.

భుజం తట్టి - "జస్ట్ ఇప్పుడిప్పుడే అనుకొంటా. భయం లేదు"అన్నాడు.

ఆడుతూ, పాడుతూ నవ్వుతూ తిరిగే పిల్ల. ఆ సంవత్సరం పెళ్ళి కూడా చేసే ఉద్దేశ్యంలో వున్నాడు. సైకాలజిస్ట్ వద్ద ట్రీట్‌మెంటు తీసుకుంటుందని తెలిస్తే...

"అన్నట్టు మీ పూర్వికుల్లో ఎవరికైనా



పిచ్చి లాంటిది...."
"లేదు! లేదు!"
ఆయన స్క్రిబ్లింగ్ ప్యాడ్ మీద ఏదో రాసి బాలరాజు కిచ్చేడు. అది అందుకొని వెనక ప్లాస్టిక్ బోర్డుమీద ప్లాస్టిక్ అక్షరాలతో "కన్సల్టేషన్ ఫీ రు. 50" అన్నది. చదువుకుంటూ యాథాలాపంగా బల్ల మీద పెట్టి నెమ్మదిగా ఇవతలకి వచ్చేడు.

* * *

"నాకేం పిచ్చిలేదు. నేను రాను గాక రాను" అని మొరాయించింది జయ. "నాకేం బాధలేదు" అని వాదించింది. "ఛస్తే నేనే ఛస్తాను. మీకేం" అని గింజుకుంది.
కాని - అందరూ బతిమాలాడేరు. నచ్చ చెప్పారు. అక్కాపిల్లలిద్దరూ - ఏడేళ్ళదీ, నాలుగేళ్ళ వాడు "పిన్నీ ఆ జ్వరం వచ్చిందా" అని జాలిగా అడిగేరు.
జయకి దుఃఖం పొంగుకొచ్చింది. అయితే సైక్రియాటిస్టు దగ్గరకి పోక తప్పలేదు - "ఇదే ఆఖరుసారి డాక్టరు దగ్గరకు" అన్నా షరతు మీద.
సైక్రియాటిస్టు - మాయాదేవి - పేషంట్లు లేక అరగంట కూర్చోబెట్టి మాట్లాడిందో రాసింది. ఏవేవో ప్రశ్నలు వేసింది. ఏడెనిమిది తరాల్లో పిచ్చివాళ్ళెవరయినా ఉన్నారేమో బాగా గుర్తు చేసుకోమంది.
"ఫిజికల్‌గా ఏమీ లేదు" అని నిర్ధారించింది.
"అంటే-మెంటల్‌గా వుంది - నాకు పిచ్చి! అంతేగా?" అంది జయ.
"నువ్వుండమ్మా" అని బాలరాజు అన్నాడు. జయ నీరసంగా కళ్ళు మూసుకుంది. ఈ హింస ఎన్నాళ్ళో. తన బాధ తనకే తెలియడం లేదు. ఆ టైములో ఏదో జరుగుతోంది. ఏమిటో అది....
మాయాదేవి నవ్వని స్వరంతో బాలరాజుతో అంది "బహుశా నాకేమోకిది స్యూడో ప్రెగ్నెన్సీ అయ్యుండొచ్చు" అని
"అంటే"
"గర్భవతినన్న భావం. ."
"అయ్యో! దానికి పెళ్ళే కాలేదండి"
"ఇకవేళ బాయ్ ఫ్రెండ్స్..."
"నో నో!"
"బస్సుల్లో, సినిమా హాల్లలో రద్దీ. మగవాళ్ళతో కల్పితిరగాలి వుంటుంది. అజ్ఞానం వల్ల - ముట్టుకుంటే ఏదో ఘోరం జరిగిందని..."
బాలరాజు తలపట్టుకున్నాడు. జయకి నిజంగా పిచ్చెక్కి పోయేలా వుంది.
"అమ్మాయి. పట్టుదల మనిషిలా వుంది. అంచేత మనం ఏదడిగినా చెప్పదు. అందుకే ఆమె మనసులో ఏముందో తెలుసుకోవాలంటే - మామూలుగా సాధ్యం కాదు. హిప్నటిస్టు



జయదేవ్ దగ్గరికి తీసికెళ్తే...."
అప్పటికే జయ కిందకి వచ్చేసింది. వేగంగా బయటికి వెళ్ళడం, బాల్కనీలో లేక పోవడం చూసి గాభరాగా కిందకి దిగి వచ్చాడు.

* * *

ఇంటి దగ్గర బలరాం వున్నాడు.
బలరాం భారతి భర్త. వారం రోజులుండి వస్తానని వెళ్ళిన భారతి -ఇక్కడి పరిస్థితినంతా వివరించి వుత్తరం రాసి, జయ పరిస్థితి కాస్త సర్దుకున్నాక వస్తానని రాసింది. సరే హైదరాబాద్ వెళ్ళక చాలా రోజులైంది, జయని చూసినట్లూవుంటుందని వచ్చేడు.

**కథలు వ్రాయడం ఎలా?**

* కథలు వ్రాయడం ఎలాగో నేర్చుకునే ముందు, చదవడం ఎలాగో నేర్చుకోవాలి. మంచి కథలు పరిశీలనా దృష్టితో చదివే రచయిత ఎప్పుడూ మంచి కథలే వ్రాయగలడు. కథకుడి ప్రతిభ నూటికి డెబ్భైవంతులు 'వస్తువు' ఎన్నుకోవడంలోనే ఉంది.
మీరు వ్రాసే భాష ఎలాంటి దయినా దానిమీద మీకో అధికారం ఉండాలి. మీ కథ చదివే వాడికి అది చదువుతున్నట్లు ఉండకూడదు. వింటున్నట్లు ఉండాలి. అదీ కథకు 'శైలి'.
'శిల్పం' గురించి తెలుసుకోవాలంటే ప్రముఖ రచయితల రచనలు చదివి తీరవలసిందే! ఏది - ఎప్పుడు - ఎలా చెప్పాలన్నదే శిల్పం.
-దత్తా దుర్గా ప్రసాద్.
శార్వరి సంకలనం నుంచి

బావని చూడగానే జయకి ప్రాణం లేచొచ్చింది. బలరాం ఎక్కువ మాట్లాడక పోయినా మాంచి సెన్సాఫ్ హ్యూమర్ వున్నావాడు. పైగా కొంపలో జనాభా తననో జంతువుని చూసినట్లు చూస్తున్నారు. కనీసం బావతోనైనా సర్దాగా గడుస్తుందని ఆశ. బావకింకా ఇదంతా తెలియదుకదా!
కాని - అప్పటికే భారతీ, వాళ్ళమ్మా, నానమ్మగారు, పిల్లలు - స్థూలంగా పరిస్థితి వివరించేరు.
"బావా! ఎప్పుడు వచ్చితీవు" అంటూ పద్యం అందుకుంది జయ.
"ఇందాకే! పప్పన్నం పొండుకు తిందామని వచ్చా"
"ఏం? ఢిల్లీలో కందిపప్పుదొరకదా?"
"వుంది. ఎంతకీ నువ్వు పప్పన్నం పెట్టకుంటే ఏం చెయ్యను?"
"ఏ పో!" నవ్వింది.
తత్కాలికంగా - సరదాగానే గడిచింది. జోకులేస్తూనే వున్నా- బలరాం జయ తనని గమనించకుండా జాగ్రత్త పడుతూ జయనే పరిశీలిస్తున్నాడు.
ఆ రాత్రి జయ మామూలుగానే వుంది.
మర్నాడు రెండో శనివారం. అంతా జూ పార్కుకి వెళ్ళారు - పిక్నిక్‌లాగా! జయ హుషారుగానే వుంది. ఒక వేళ గాలి చేష్ట, దయ్యం, చేతబడి.... లాంటి అపోహలు కలిగాయి బలరాంకి. వాటి మీద అతనికి ఏ మాత్రం నమ్మకం లేదు. తనామాట బయటికి అంటే - పాపం వాళ్ళు మరీ బెంబేలెత్తి పోతారు. అప్పటికి నానమ్మగారు సణుగుతూనే వుంది "ఏడుకొండల వాడి కొంటెదనం" అంటూ.
పిల్లలు డాన్సులు చేశారు. నానమ్మగారు

లాలి పాటలు పాడింది. బాలరాజు ఎప్పుడో మర్చిపోయిన కవిత్వం - జనం పాట, జనం బాట, పాడుతాను వారిపాట... అంటూ సరదా పడ్డాడు.

సాయంత్రం టి.వి.లో సినిమా వుంది కాబట్టి అందరూ పెందరాళే ఇంటికి వచ్చేరు. వంటలవుతున్నాయి. అయిదు గంటలకింకో అయిదారు నిముషాలుందనగా జయలో మార్పు మొదలయింది.

బలరాం గ్రహించేడు. గడియారం ఐదు సార్లు కూసింది. జయ కళ్ళలో బెదురు. వొళ్ళంతా - ఏదో ప్రకంపన.

బలరాం ఆమెనే చూస్తున్నాడు. జయకిప్పుడు కళ్ళలోకి రక్తం చిమ్మినట్లుంది. ఆమె చూపులు ఎక్కడ కేంద్రీకరించి వుంటాయో చాలా జాగ్రత్తగా గమనిస్తున్నాడు బలరాం.

బి.పి. పరికరంలో రక్తపు వొత్తిడిదగ్గర పాదరసం కొట్టుకోవటం డాక్టర్లకే తెలుస్తుంది. పేషంట్లకు తెలియదు.

ఆ వేపు చూసేడు. పెద్దకప్ బోర్డు దాన్నిండా బొమ్మలు. ఆ పైన గోడకు దేవుళ్ళ పటాలు. కప్ బోర్డు ప్రేమ్‌కి నాలుక చాపి భయంకరంగా వెక్కిరిస్తున్నట్లున దిష్టిబొమ్మ. కప్‌బోర్డు కింద రాక్ పైన టేప్ రికార్డరు కొన్ని కాసెట్లు. అవి వాడనట్లు తెలుస్తోంది. కింద షెల్ఫుల్లో పుస్తకాల వరుస. దాని పక్కనే స్టాండు. దాని మీద టి.వి. ఆ పక్కన మరో చిన్న కప్ బోర్డు. అందులో - కొన్ని బొమ్మలు ఒక పక్క... పుస్తకాలు కొన్ని.........

నాలుగైదు సార్లు జయ అటే చూసింది. ముందుగా భయంకరంగా కన్పించే దిష్టిబొమ్మ వైపు........

* * *

ఆదివారం ఉదయం మళ్ళీ జయకి వాంతి అయింది. గమ్మత్తేమిటంటే మరో అరగంటాగి శుభ్రంగా భోంచేసింది.

తెచ్చి పెట్టుకున్న సర్దాతో అంతా హాల్లోనే వున్నారు. బలరాం అప్పుడు మొదలెట్టాడు.

"నా పెళ్ళయిన తర్వాత మొదటి సంక్రాంతికి వస్తే పెట్టిన ఉంగరం తర్వాత - మళ్ళీ రాలేదు కదూ".

బాలరాజు గుండె గుభిల్లుమంది. ఆయన భార్యా, తల్లి, పెద్ద కూతురు కూడా భయంగా చూసేరు. పులి మీద పుట్రలా - ఇంతకీ ఇప్పుడు వచ్చింది - కట్న కానుకలకా?

"నేను మిమ్మల్నొకటి అడుగుతాను. కాదనొద్దు" అన్నాడు బలరాం.

"సరే!" బాలరాజు ప్రాణం అరి కాళ్ళలోకి దిగింది. ఇలా చేస్తున్నందుకు మీరేలా అనుకోవద్దు అన్నాడు నిల్చుని. పక్కనే వున్న గుమ్మంలోంచి బైటకి వెళ్ళాడు. నిముషంలో వచ్చాడు. అతని చేతిలో పాదులు సరిచేసే బారెడు పొడుగు గడ్డ పార వుంది.

"ఇదా కావలసింది" అన్నాడు బాలరాజు ఆశ్చర్యంతో.

అది వినిపించుకోలేదతను. దాన్ని రెండు చేతులతోనూ పట్టుకుని, పైకెత్తి - మెరుపు వేగంతో టి.వి. దగ్గరకు వెళ్ళి బలంగా బాదేడు.

టి.వి. భళ్ళుమంది. ముక్కలై పోయింది. అంతా నిశ్చేష్టులై పోయేరు.

జయ "బావా!" అని కేకేసింది. ఒక్క గెంతులో ఎగిరి బలరాంను గట్టిగా వాటేసుకుంది. పుచ్చు పుచ్చు అంటూ ఒకటే ముద్దులు. 'దేవుడివి బావా! దేవుడివి' అంటోంది.

అంత గందరగోళంలోనూ భారతికి టి.వి. లాగే తనకాపరం బద్దలైపోతుందని జయ రెక్కపట్టుకుని యీడ్చి పారేసింది - "నీకిదేం పోయే కాలమే!" అంటూ.

* *

"పన్నెండు వేలు చేసే బంగారం లాంటి టి.వి. పోయిందని బాధ లేదు బలరాం. అయితే దాన్ని పారేసినా, ఎవరికో ఇచ్చినా పోయేదిగా" అని అడిగాడు బాలరాజు.

"లేదు. అప్పుడు జయలో ఆ సాడిస్టిక్ యీగో నశించదు. తనని ఇంత హింసించినందుకు తగిన ప్రతీకారం కావాలి... అప్పుడే వుపశాంతి" స్పష్టంగా తనకి తెలియక పోయినా మనసులో బలంగా ఆ భావం వుంది" అన్నాడు బలరాం.

"అయితే - ఇన్నాళ్ళు మా అందరికీ లేని ఎలర్జీ - అదేనా, దాన్ని ఏమంటారు? - అది జయకే ఎందుకు కలగాలి?"

నవ్వేడు బలరాం "ఇంట్లో ఇందరం వున్నాం.సంవత్సరాలు తరబడి బాగానే ఉంటాం. ఎవరికో ఫ్లూ, జలుబు లాంటివి వస్తాయి. మిగతా వారికి రావు. అంటే! తట్టుకోగలిగిన వారికి రాదు. అసలది ఆరుకోట్ల (ఏడు కాదా?) ఆంధ్రులందరికీ టి.వి. వున్న ప్రతి యింట్లోను - యీ జబ్బు ఏదో రూపాన వుంటూనే వుంటుంది.

తెలుగు వాళ్ళుత్త వెర్రి వెంగళాయిలు కదా! తుడిచేసుకుని తిరగ్గలరు. జయలాంటి వాళ్ళు హడలిపోయి ఇలా-నలిగి పోతారు--.

"అయితే ఇది దూరదర్శనం పని అని ఎలా వూహించావు?"

"ఏం వుంది? సరిగ్గా ఐదంటే మరో అరగంటలోనో ముప్పావు గంటలోనో ప్రారంభమై ఎనిమిది నలభైకి ముగుస్తుంది. ఆదివారం ఎనిమిది నుంచి తొమ్మిదికి .... చాలా సింపుల్... "అవునా?"

జయ అందుకొంది "రక్షించావు బావా! నా బాధ ఏమిటో నాకే అర్థం కాలేదు. ఆ కాసేపూ కళ్ళలో నిప్పులు పోస్తున్నట్లుండేది. మనుమల్ని పరాపరా తరిమెయ్యాలన్పించేది. కడుపులో, నెత్తినా సిలువ మీద సీలలు దిగేసి నట్లుండేది. చెవుల్లో వెయ్యి వాట్ల స్పీకరు పెట్టి స్విచ్చి వేసినట్లుండేది".

"అందుకే గదా నేను కావాలని బదిలీ మీద ఢిల్లీ పారిపోయింది."

"అక్కడుండవా ఈ బాధలు?" ఆశ్చర్యపడ్డాడు బాలరాజు.

"వుండొచ్చు. కాని అక్కడ పరాయి భాష. ఇంత హింస వుంటుందని తెలియదు కదా!"

జయ అంది "ఏసీవే! నాకిప్పుడు హాయిగా వుంది. తెల్లవారు జాము మరణం భయం లాంటి సంజవేళ భయం పోయింది. థాంక్స్ ఎలాట్. ఎన్ని జన్మలెత్తినా నీ ఋణం తీర్చుకోలేను బావా. తీర్చు కోలేను."

"నన్ను పెళ్ళి చేసుకో తీరిపోతుంది" నవ్వేడు బలరాం.

"హాఁ! పెళ్ళి. ఒక్కసారి కాదు. వందసార్లు చేసుకోడానికైనా నేను సిద్ధమే. నా బాధ యీ ప్రపంచంలో ఎవరికీ అర్థం కాదేమోనని కుమిలి పోతున్న క్షణాన నా నిండు జీవితంలో ప్రవేశించిన ప్రాణదాతవు. నా రోగ నివారణవు...."

భారతికి వొళ్ళు రవ రవ మండి పోయింది జయ మాటలు పూర్తి కాకముందే "ఏమిటా దిక్కుమాలిన టి.వి. డైలాగులు! అట్టకాడ కాల్చి మూతుల మీద వాతలు పెడతాను. నోళ్ళు ముయ్యండి"అని. ●

